తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

మంగళవారం

13 అక్టోబర్ 2026

పేజీలు : 8

# సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని సమష్టిగా ఎదుర్కోవాలి

## తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



వార్తా 2వ పేజీలో



## ప్రజావాణికి 89 ఫిర్యాదులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 జనంసాక్షి:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 89 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు రాజా గౌడ్, వి.భుజంగ రావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బ్రహ్మచారిని అలంకరణలో అమ్మవారు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శరన్న వరాత్రోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా రెండో రోజు అమ్మవారు భక్తులకు బ్రహ్మచారిణీ అలంకారంలో దర్శనమిచ్చారు. రాజన్న ఆలయంలో పూజ కార్యక్రమాలను ఆలయ అర్చకులు,వేద పండితులు ఏకాంతంగా శాస్త్రోక్తంగా నిర్వహించగా,భక్తుల కొరకు అనుబంధ ఆలయమైన శ్రీ



భీమేశ్వర స్వామి ఆలయలోని మండపంలో అమ్మవారికి ప్రత్యేక దర్శనాలు మరియు పూజ ఏర్పాట్లు చేశారు. ఉదయం 5:30 నిమిషాల నుండి ప్రారంభమైన పూజా విశేషాలలో భాగంగా శ్రీ లక్ష్మీగణపతి స్వామికి ప్రత్యేక అభిషేకం, అర్చన నిర్వహించగా,శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారికి శ్రీ సూక్తం,దుర్గాసూక్తం,లలితా సహస్రనామ అష్టోత్తర నామ సహిత దేవీ చతుష్షష్ట్యో పచార పూజలను,అన్ని అనుబంధ ఆలయా లలో పరివార దేవతలకు అభిషేకాలు, అర్చనలు, పారాయణ ములు, జపములు,హోమములు నిర్వహించారు. సాయంత్రపు 4 నుండి శ్రీమద్ దేవీభాగవత పురాణ ప్రవచనం కొనసాగింది.సాయంత్రం 6:15 నుండి రాత్రి 8 వరకు శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారికి శ్రీ సూక్తం, దుర్గాసూక్తం,లలితా సహస్రనామ అష్టోత్తరనామ సహిత దేవీ చతుష్షష్ట్యోపచార పూజలు నిర్వహించారు. బ్రహ్మచారిణీ అలంకార పూజతో పాటు కన్యా, సువాసినీ పూజలను చేశారు. భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. హరిహరుల ఉత్సవ మూర్తులను పల్లకీసేవలో ఊరేగింపు నిర్వహించారు.





## కమిషనరేట్‌లో పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల నిర్వహణ

- 21 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు..
- పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా వ్యాసరచన,షార్ట్ ఫిల్మ్,ఫోటోగ్రఫీ పోటీలు..
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ

వార్తా లోపలి పేజీలో

## ప్రజావాణికి ఐదు ఫిర్యాదులు

### దసరాలోపు గంభీరావుపేట-లింగన్నపేట మట్టి రోడ్డు పునరుద్ధరణ: ఎంపీడీవో రాజేందర్ వెల్లడి

**గంభీరావుపేట, అక్టోబర్ 13 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో రాజేందర్ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ మారుతి రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

**ప్రజావాణికి ఐదు ఫిర్యాదులు**

ప్రజావాణి కార్యక్రమానికి ఐదు ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో రాజేందర్ తెలిపారు. తహసీల్దార్, ఎంపీఓ, హౌసింగ్, ఎస్పీడీసీఎల్, ఏపీవో శాఖలకు ఒక్కొక్క దరఖాస్తు వచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న 18 ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

**దసరాలోపు మట్టి రోడ్డు పునరుద్ధరణ**

కలెక్టర్ ఆదేశాల మేరకు గంభీరావుపేట?లింగన్నపేట మధ్య ఉన్న మట్టి రోడ్డును బస్సుల రాకపోకలకు అనుకూలంగా దసరా పండుగలోపు పునరుద్ధరిస్తామని ఎంపీడీవో రాజేందర్ తెలిపారు. రోడ్డు పునరుద్ధరణతో ఆయా గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

**అధికారుల హాజరు**

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, ఏవో సల్లావుద్దీన్, ఐసీడీఎస్ అధికారి కళావతి, వెటర్నరీ అధికారి రామంజ దాస్, సాంఘిక సంక్షేమ అధికారి భూదేవి, ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్, టీజీ ట్రాన్స్‌కో ఏఈ ఆనంద్, ఏపీఎం జయసుధ, ఏపీవో అరుణ, మండల విద్యాధికారి గంగారాం, హౌసింగ్ ఏఈ భవ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ప్రజావాణిలో 72 ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 72 ఫిర్యాదులను స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదులను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల నూతన భవనాల ప్రారంభోత్సవం

**ప్రగతి, ప్రతిభ మహిళా గ్రామైక్య సంఘాల నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ - మార్కెట్ కమిటీ చైర్మన్ ,ఆకుల నరసన్న పటేల్**



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 12 (జనంసాక్షి) :**
చామనపల్లి గ్రామంలోని ప్రగతి, ప్రతిభ మహిళా గ్రామైక్య సంఘాల నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో పాటు, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ మాట్లాడుతూ... మహిళా సంఘాల సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, కార్యకలాపాల నిర్వహణకు నూతన భవనాలు ఎంతో ఉపయోగపడతాయని, కొత్త భవనాలను ఉపయోగించుకొని ప్రజలకు సేవ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చామనపల్లి గ్రామ సర్పంచ్ జోగొండ ఐలయ్య , పలువురు సర్పంచులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో
# ఫ్యాకల్టీ ఎంపిక ఇంటర్వ్యూలు పూర్తి



**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)అక్టోబర్ 12:**
సింగరేణి సేవా సమితి, రామగుండం ఏరియా−2 ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయా కోర్సులకు ఫ్యాకల్టీలుగా పనిచేసేందుకు ఆసక్తి చూపుతూ దరఖాస్తు చేసుకున్న మహిళా అభ్యర్థులకు సోమవారం ఆర్.జి−2 జీఎం కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థుల విద్యార్హతలు, సంబంధిత కోర్సుల్లో వారికి ఉన్న అనుభవం, ధ్రువపత్రాలను ఇంటర్వ్యూ కమిటీ క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జీఎం ఎం. రాముడు, ఏజీఎం (ఐఈడీ) చంద్రశేఖర్, డీజీఎం (ఎఫ్‌డఏ) వెంకట్ రాంచంద్ర, పర్సనల్ హెచ్.ఓ.డి ఎన్. వేణుగోపాల్, పర్సనల్ ఆఫీసర్ సింగ్ శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, సేవా సమితి కో−ఆర్డినేటర్ గొర్రె అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో
## వాతావరణ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి
## సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని, అక్టోబర్ 12,(జనంసాక్షి) :
ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని మండలం సూరయ్య పల్లి రైతు వేదికలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయ రంగంపై దాని ప్రభావం, రైతులకు ఎదురయ్యే సమస్యలు, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు, వ్యవసాయ, సహకార శాఖ కమిషనర్లు, శాస్త్రవేత్తలు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు చోటుచేసుకున్నందున రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరు తడి పంటల సాగుపై ప్రణాళికలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తీసుకునే చర్యలకు సహకార రంగం ద్వారా తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వానకాలం పంటలను కాపాడేందుకు పలు ప్రత్యేక ముందస్తు చర్యలు చేపడుతున్నారని, అంతే గాకుండా రాబోయే డిసెంబర్ నాటికి ఎల్ నినో ప్రభావం తీవ్ర రూపం దాల్చనుందని, రబీ సీజన్ లో తక్కువ నీటి వినియోగం గల పప్పు దినుసులు, మొక్క జొన్న లాంటి పంటలు వేసుకోవాలని సూచిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సర్పంచులు లక్కాకుల సత్యనారాయణ, మేడ రాజయ్య, ఏ వో నవ్య, ఏ ఈ వో లు ప్రత్యూష, శివ కుమార్, మురళి మధు, మధుకర్, హారిక, సౌమ్య, ఏపీఎం, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో యాసంగి సాగుపై అప్రమత్తంగా ఉండాలి

**రైతులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచన**



**ముస్తాబాద్ అక్టోబర్ 12 (జనం సాక్షి )**
రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం లోటు, భూగర్భ జలాలు మరియు సాగునీటి లభ్యతపై నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో రైతులు యాసంగి పంటల సాగుపై ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో నేరుగా మాట్లాడి ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత, రాబోయే యాసంగి సాగు ప్రణాళికలపై చర్చించారు.ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు అధిక నీటి అవసరం ఉన్న పంటల సాగుపై పునరాలోచన చేయాలని సూచించారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా సాగు విరామం (క్రాప్ హాలిడే) పాటించే అంశాన్ని పరిశీలించాలని, తద్వారా పెట్టుబడులు పెట్టి నష్టపోయే ప్రమాదాన్ని తగ్గించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.
ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు మరియు స్వల్పకాలిక పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు.వర్షపాతం, భూగర్భ జలాలు, ప్రాజెక్టులు మరియు చెరువుల్లో నీటి నిల్వలను పరిగణనలోకి తీసుకొని పంటల ఎంపిక చేసుకోవాలని, రైతులు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ముస్తాబాద్, నామపూర్,మరియు బదనకల్ రైతు వేదికల్లో రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉప ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొని రైతులకు ముందస్తు అవగాహన కల్పించడం, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేయడం, సమన్వయంతో చర్యలు చేపట్టడంపై చర్చించారు.
రైతులు ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, పంటల సాగుకు ముందు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లచ్చాలు , తాసిల్దార్ అబ్దుల్ ఫరూక్ , ఏవో అనూష, ఈవో లు వెంకటేష్, నరేష్, అఖిల రేవతి, అనూష, ఏపీఎం, రైతులు మారేడి వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు,రైతులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు



మంథని, అక్టోబర్ 12, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవిసోమన్ పల్లి గ్రామంలో మాజీ వార్డు సభ్యుడు, భీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు పంగ సంతోష్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం పరామర్శించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బాపూజీనగర్‌లో మాజీ వైస్ ఎంపీపీ కొట్టె భూమయ్య నివాసంలో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు చెలరేగి ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాద ఘటనపై వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బాపూజీ నగర్ లో గోపాల లక్ష్మి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పూలు వేసి, నివాళు లుర్పించి, వారి కుటుంబ సభ్యులను పుట్ట మధు పరామర్శించారు. పాలకుర్తి మండలం జీడీ నగర్ బీసీ కాలనీ లో చందుపట్ల లక్ష్మి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, బసంత్ నగర్ సుభాష్ నగర్ లో పల్లికొండ వెంకటస్వామి తల్లి లక్ష్మి ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# ఎల్‌నినో ప్రభావం.. యాసంగి సాగుపై అప్రమత్తంగా ఉండాలి

**రైతులు నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనలు**

**గంభీరావుపేట, అక్టోబర్ 12 (జనం సాక్షి):**
ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్రంలో వర్షపాతం లోటు, భూగర్భ జలాలు, సాగునీటి లభ్యతపై నెలకొన్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకొని రైతులు యాసంగి పంటల సాగుపై ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత, రాబోయే యాసంగి సాగు ప్రణాళికలపై చర్చించారు.

**నీటి లభ్యతను బట్టి పంటల సాగు**

ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున అధిక నీరు అవసరమయ్యే పంటల సాగుపై రైతులు పునరాలోచించాలని సూచించారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులను బట్టి సాగు విరామం (క్రాప్ హాలిడే) పాటించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తద్వారా పెట్టుబడులు పెట్టి నష్టపోయే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు.
ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, స్వల్పకాలిక పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు.

**అధికారుల సూచనలు పాటించాలి**

వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, ప్రాజెక్టులు, చెరువుల్లో నీటి నిల్వలను పరిగణనలోకి తీసుకొని పంటలను ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు. రైతులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.





## హై మాస్ లైట్లను ప్రారంభించిన సర్పంచ్

**ముస్తాబాద్ అక్టోబర్ 12 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో దసరా అక్కమ్మ పండుగ సంబరాల్లో భాగంగా హైమాస్ లైట్లను ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఆరు హై మాస్ లైట్లను బిగించి గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రదేశంలో ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామపంచాయతీ నిధులతో ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోల కృష్ణ, ఎమ్మార్వో ఎండి ఫారుక్, ఎంపీడీవో లచ్చులు, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎల్ నినో నేపథ్యంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

### రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఎడపల్లి, అక్టోబర్ 12 ( జనంసాక్షి ) : ఎల్ నినో నేపథ్యంలో రైతులకు వాస్తవ పరిస్థితులపై అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రబీ పంటల ప్రణాళిక, పంటల మార్పిడి , అనువైన పంటల ఎంపిక, సాగు పద్ధతులు, పంటల యాజమాన్యం తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులను సమన్వయపర్చి క్షేత్రస్థాయిలో రైతులు పంటల వైవిధ్యీకరణ అవలంభించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించేందుకు వీలుగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రైతు వేదికల ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఇతర వ్యవసాయ, ఉద్యానవన, వాతావరణ, విద్యుత్, భూగర్భజలాలు తదితర శాఖల అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగరావు తదితరులు కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యాసంగిలో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేసేలా రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ పంట దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సిద్ధం చేశామని అన్నారు. వ్యవసాయ ఉద్యానవన, విద్యుత్, నీటి పారుదల తదితర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నవీన్ అనే ఆదర్శ రైతు తన అనుభవాలను పంచుకున్నారు. ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఖరీఫ్ సీజన్ లో తాను వరికి బదులుగా కంది, పెసర, మినుము వంటి పప్పుదినుసు పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు ఆర్జించడం జరిగిందన్నారు. సాగులో ఉన్న పంటలను కాపాడుకోవడంతో పాటు రబీలో పప్పుదినుసులు, నూనెగింజలు, తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. విద్యుత్ సరఫరా, భూగర్భ జలాల లభ్యతపై వాస్తవ పరిస్థితులను రైతులకు తెలియజేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, వాతావరణ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం, పశు సంవర్ధక శాఖల అధికారులు ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న చర్యలను వివరించారు. రైతు.నేస్తం కార్యక్రమంలో ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాస్ రావు, ఎడపల్లి మండల తాసిల్దార్ దత్తాద్రి, మండల వ్యవసాయశాఖ అధికారి సిద్ధి రామేశ్వర్, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరుటూరి సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, ఐకెపి మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువతులు సామాజిక మాధ్యమాల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి

### చైల్డ్ హెల్ప్‌లైన్-1098 జిల్లా సమన్వయకర్త ఆవుల సంపత్ యాదవ్

కరీంనగర్ లీగల్, అక్టోబర్ 12(జనంసాక్షి ) :
మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని బ్యాంక్ కాలనీలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (ఆఆజ–ఉఐజ) పథకం కింద ఎస్.వి.ఎన్.ఎస్. సంస్థ నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న యువతులు, మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్‌లైన్?1098 జిల్లా సమన్వయకర్త ఆవుల సంపత్ యాదవ్ మాట్లాడుతూ, యువతులు సామాజిక మాధ్యమాలు, అంతర్జాల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, దురలవాట్లకు దూరంగా ఉంటూ వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ఆత్మవిశ్వాసం తో లక్ష్యాలను నిర్దేశించుకొని, నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ ఉపాధి అవకాశాలు పొందాలని, ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సమన్వయకర్త శ్రీలత, శిక్షణ కేంద్రం నిర్వాహకురాలు మమత,జ్యోతీ శిక్షకులు శ్రావ్య , అనిల్, రాములు, శ్రీనివాస్, రమేష్, మనోజ్, శిక్షణార్థినులు పాల్గొన్నారు.






## కరీంనగర్‌లో ఎన్‌ఆర్ ఫ్యామిలీ సెలూన్ ప్రారంభం

### పురుషులు, మహిళలకు ప్రత్యేక ప్యాషన్ విభాగాలు..

### అందుబాటు ధరల్లో నాణ్యమైన సేవలు

**కరీంనగర్ కల్చరల్, అక్టోబర్ 12, (జనం సాక్షి)**
కరీంనగర్ నగరంలోని చైతన్యపురి కాలనీ, జగిత్యాల రోడ్డులో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రెండో అంతస్తులో ఏర్పాటు చేసిన ఎన్‌ఆర్ ఫ్యామిలీ సెలూన్ గ్రాండ్ ఓపెనింగ్ అక్టోబర్ 12న ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులు హాజరై సెలూన్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.
పురుషులు, మహిళలకు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి, వారి అవసరాలకు అనుగుణంగా హెయిర్ స్టైలింగ్, బ్యూటీ, స్కిన్ కేర్, నెయిల్ ఆర్ట్, మేకప్ తదితర సేవలను అందిస్తున్నారు. తక్కువ ధరల్లో నాణ్యమైన సేవలు అందిస్తూ, ప్రతి వినియోగదారుడు సంతృప్తి చెందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు. అందుబాటు ధరలు, నాణ్యమైన సేవలు, వినియోగదారుల సంతృప్తినే ప్రధాన లక్ష్యంగా ఎన్‌ఆర్ ఫ్యామిలీ సెలూన్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి..

### ఓటు చోరీకి వ్యతిరేకంగా గంభీరావుపేట కాంగ్రెస్ భారీ బైక్ ర్యాలీ..

### మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ డిమాండ్..

**గంభీరావుపేట, అక్టోబర్ 12 (జనం సాక్షి):**
దేశంలో ఓటు చోరీ జరుగుతోందంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు మద్దతుగా, భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ డిమాండ్ చేశారు.
దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపడుతున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గంభీరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు సుమారు 100 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. గంభీరావుపేట నుంచి ప్రారంభమైన ర్యాలీ సిరిసిల్ల పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా బీజేపీ ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



అనంతరం గంభీరావుపేట మండల కేంద్రంలో పత్రికా ప్రతినిధులతో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం తన అధికార బలంతో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ప్రభుత్వ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకుంటోందని ఆరోపించారు. ముఖ్యంగా ఎన్నికల కమిషన్ ద్వారా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఓట్లను తొలగించి, ఓటు చోరీ ద్వారా వివిధ రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందని బీజేపీపై ఆరోపణలు చేశారు.
ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధమని హమీద్ పేర్కొన్నారు. ఓటు చోరీ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గత కొంతకాలంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కొమ్మిశెట్టి తిరుపతి, పర్ష హనుమాన్లు, భాస్కర్, మల్లయ్య, ప్రభాకర్, నాంపల్లి, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన పెగడాపల్లి గ్రామంలోని బతుకమ్మ సంబరాలు

బోధన్, అక్టోబర్ 12 ( జనంసాక్షి ) :
బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచాయి. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు రంగురంగుల బతుకమ్మలను పేరుస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాటలు పాడుతూ అమ్మవారిని కొలిచారు. గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్ ఆధ్వర్యంలో కొంతమంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ప్రత్యేక పాటలు పాడి సాంప్రదాయాన్ని చాటారు. అనంతరం గ్రామ శివారులోని పసుపు వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేసి ఇంటి నుండి తీసుకొని వచ్చిన అల్పాహారాన్ని భుజించి ఇంటికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, ఉప సర్పంచ్ షబ్బీర్, వార్డ్ మెంబర్ సోనీ నాగరాజు, గ్రామ పెద్దలు పోతరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కారడి సాయిబాబా, పెగడాపల్లి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులను ప్రారంభించిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ చిలుక రవి

**ఎడపల్లి, అక్టోబర్ 12 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం పలు అభివృద్ధి పనులను చైర్మన్ చిలక రవి పాలకవర్గ సభ్యులు చేతుల మీదుగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం చెందిన వెంకటసాయి మోటార్స్ అధినేత కట్ట సుదర్శన్ రెడ్డి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో సుమారుగా 4 లక్షల రూపాయలు విలువ గల షెడ్ మరియు దానికి కావాల్సిన ఫ్యాన్లు మరియు కరెంటు వర్క్ మొత్తం చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నేడు ఆ పంటకు ఆ పండ్లను ఆ పనులను భూమి పూజ నిర్వహించి ప్రారంభించడం జరిగిందని చైర్మన్ చిలుక రవి వివరించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు ఉన్నారు.

# సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని సమష్టిగా ఎదుర్కోవాలి

## తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**జగిత్యాల బ్యూరో అక్టోబర్-12 (జనంసాక్షి)**
సూపర్ ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందని, అనేక ప్రాంతాల్లో తాగునీరు, సాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తే పరిస్థితులు ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులతో మాట్లాడి యాసంగి 2026?27 పంటల సాగు ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లాలోని రైతు వేదికల నుంచి రైతులు కూడా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోవడం, సాగునీటి లభ్యత పరిమితంగా ఉండటంతో రైతులు యాసంగి 2026?27 పంటల సాగుపై ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. నీటి లభ్యత లేని ప్రాంతాల్లో సాగుకు దూరంగా ఉండాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

సూపర్ ఎల్‌నినో ప్రభావం తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాదని, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతోందని తెలిపారు. అనేక ప్రాంతాల్లో తాగునీరు, సాగునీరు, విద్యుత్ లభ్యతకు సంబంధించిన సమస్యలు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వినియోగించుకోవడం, ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు.

రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వాస్తవాలను అర్థం చేసుకుని, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితిని బట్టి పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. సాగునీరు అందుబాటులో ఉంటుందనే అంచనాతో అధిక నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేసి నష్టపోకుండా జాగ్రత్త వహించాలని కోరారు.

**తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ, రానున్న జూన్ వరకు తాగునీటి అవసరాలను తీర్చేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తాగునీటి పథకాల్లో సమస్యలు తలెత్తితే వెంటనే మరమ్మతులు చేపట్టి, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

సాగునీటి లభ్యత తక్కువగా ఉండటంతో పాటు భూగర్భ జలాలు కూడా గణనీయంగా తగ్గిన నేపథ్యంలో రైతులు సాగు విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు అందించే సూచనలను పాటిస్తూ నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. రైతులకు



అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాతావరణ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**మనుషులతో పాటు పశుసంపదను కాపాడుకోవాలి**

కష్టకాలంలో మనుషుల అవసరాలతో పాటు పశు సంపదను కూడా రక్షించుకోవడం అత్యంత ముఖ్యమని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పశువులకు తగినంత తాగునీరు, మేత అందుబాటులో ఉండేలా పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పశువులకు నీటి తొట్లు ఏర్పాటు చేయడంతో పాటు మేత కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కోవడం ఒక్క శాఖతో సాధ్యం కాదని, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు సమష్టిగా పనిచేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. కష్టకాలంలో అధికారులకు సహకరించాలని, వారు అందించే సూచనలు, సలహాలను పాటించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం గత ఫిబ్రవరి నుంచే రైతులకు అవగాహన కల్పిస్తోందని తెలిపారు. ముందస్తు అవగాహన, ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రభుత్వం చేసిన ప్రయత్నాల ఫలితంగా సుమారు 10 లక్షల ఎకరాల్లో వరి సాగు తగ్గిందని, మహబూబ్‌నగర్ ప్రాంతంలో కూరగాయల సాగు పెరిగిందని వివరించారు.

యాసంగిలో అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుపై రైతులు జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. వరి పంటకు అధిక ధర లభిస్తోందనే ఆశతో సాగు చేస్తే, నీటి కొరత కారణంగా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పప్పుధాన్యాలు, నూనెగింజలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతుల వినియోగాన్ని పెంచేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. రైతులు తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని నమ్మకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సూచనలు, అందుబాటులో ఉన్న నీటి వివరాల ఆధారంగా పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో యూరియా, విత్తనాల లభ్యతకు ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

**నీటి వనరులు, విద్యుత్ సరఫరాపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలి**

పంటలకు నీటి సరఫరా, విద్యుత్ లభ్యతపై అధికారులు రైతులకు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సమాచారం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఏ ప్రాంతంలో ఎంత నీరు అందుబాటులో ఉంది, ఎంత విద్యుత్ సరఫరా చేయగలమనే వివరాలను స్పష్టంగా తెలియజేయాలని తెలిపారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా పాత తాగునీటి పథకాలను మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని, మిషన్ భగీరథ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినా ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు థర్మల్ విద్యుత్ కేంద్రాలు గరిష్ట సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని, సౌర విద్యుత్ ఉత్పత్తిని మరింత పెంచాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, వర్షపాతం తగ్గి, కరువు పరిస్థితులు మరింత తీవ్రం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. డిసెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ఈ ప్రభావం మరింత బలపడవచ్చని పేర్కొన్నారు.

రాష్ట్రంలో సాధారణం కంటే 20 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, ఖరీఫ్ సాగు విస్తీర్ణం 15 శాతం తగ్గిందని వివరించారు. పత్తి, వరి పంటలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని, భూగర్భ జలాల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని తెలిపారు. 30 టీఎంసీల సామర్థ్యం ఉన్న సింగూరు జలాశయంలో సుమారు 4 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 20 వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసినప్పటికీ, దేశవ్యాప్తంగా విద్యుత్ కొరత నెలకొన్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. రైతు భరోసా కింద 75 లక్షల మంది రైతులకు రూ. 8,500 కోట్ల నిధులు విడుదల చేశామని, లక్ష ఎకరాలకు స్ప్రింక్లర్లు పంపిణీ చేశామని, ఖరీఫ్‌లో సబ్సిడీ విత్తనాలు అందించామని వివరించారు.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని తాగునీరు, పశువుల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించా లని, 2027 జూన్ వరకు తాగునీటి అవసరాలను తీర్చేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు. కృష్ణా బేసిన్‌లో సుమారు 270 టీఎంసీలకు గాను 80 టీఎంసీలు, గోదావరి బేసిన్‌లో సుమారు 100 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జలాశయాల్లోని లైవ్ స్టోరేజీ నీటిని ఈ ఏడాది సాగునీటి కోసం వినియోగించే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

**ఉపాధి హామీ పనులను విస్తృతం చేయాలి**

కరువు పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సమస్యలు తలెత్తకుండా ఉపాధి హామీ పథకం కింద పనులను విస్తృతంగా చేపట్టాలని సీఎస్ సూచించారు. గత ఏడాది రోజుకు సగటున 25 వేల మంది కూలీలు పనులకు హాజరుకాగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2.5 లక్షలకు చేరిందని తెలిపారు. నెలాఖరుకు రోజువారీ కూలీల హాజరును 5 లక్షలకు పెంచేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ టీం విజేతగా ఎన్టిపిసి-రామగుండం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
పర్యావరణ టీం విజేతగా ఎన్టిపిసి రామగుండం నిలిచింది. విజేతగా నిలిచిన ఎన్ టి పి సి రామగుండం అండ్ తెలంగాణకు చెందిన 'టీమ్ పర్యావరణ్' హైదరాబాద్‌లో సోమవారం జరిగిన నో సెట్- 2026 ప్రాంతీయ రౌండ్‌లో ఎన్టిపిసి రామగుండం ఽ తెలంగాణకు చెందిన 'టీమ్ పర్యావరణ్' విజేతగా నిలిచింది. ఈ విజయంతో, జాతీయ స్థాయి పోటీలో ఈ బృందం దక్షిణ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించనుంది. ఈ ప్రాంతీయ పోటీలో వల్లూరు, సింహాద్రి, కుడ్గి, రామగుండం ఽ తెలంగాణ అనే ఐదు ఎన్టిపిసి కేంద్రాలు, దక్షిణ ప్రాంత ప్రధాన కార్యాలయం (ఎస్సార్ హెచ్ క్యూ) పాల్గొన్నాయి. ఇందులో పాల్గొన్న బృందాలు తమ పరిజ్ఞానం, నైపుణ్యం మరియు పోటీతత్వాన్ని ప్రదర్శించాయి. విజేతగా నిలిచిన ఈ బృందంలో రవి ఉప్పల, పోతు అశోక్, సాగర్ బరకాల, ఓంప్రకాష్ బలరామ్ పటేల్ సభ్యులుగా ఉన్నారు. ఈ విజయం ఆ బృందం యొక్క అంకితభావం, సమష్టి కృషి మరియు అత్యుత్తమ పనితీరు పట్ల వారికి ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ అద్భుతమైన విజయం సాధించినందుకు 'టీమ్ పర్యావరణ్'ను ఎన్టిపిసి రామగుండం అండ్ తెలంగాణ అభినందిస్తోంది, అలాగే జాతీయ స్థాయిలోనూ వారు విజయం సాధించాలని ఆకాంక్షిస్తోంది.

# సర్ ప్రక్రియతో కాంగ్రెస్ లో కలవరం

## 13 కోట్ల ఓట్ల తొలగింపంటూ డ్రామా

**మల్యాల అక్టోబర్ 12 (జనం సాక్షి)**
సర్ ప్రక్రియతో కాంగ్రెస్ మరియు ప్రతిపక్షాల్లో కలవరం మొదలైందని ఓటర్ల జాబితా నుంచి 13 కోట్ల ఓట్లను తొలగించారంటూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మరియు ప్రతిపక్షాలు చేస్తోన్న ప్రచారం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని,ఎలక్షన్ కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియఅని,ఏళ్ల తరబడి ఉన్న దొంగ ఓట్లను ఏరివేయడాన్ని ప్రతిపక్షాలు "ఓట్లు మాయం" అని చిత్రీకరిస్తూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు మండిపడ్డారు. 22 ఏళ్ల కాలంలో దేశవ్యాప్తంగా మరణించిన దాదాపు 2.8 కోట్ల మంది వారి పేర్లను తొలగించకపోతే చనిపోయిన వారు వచ్చి ఓట్లు వేస్తారా,చిరునామాల్లో నివాసం లేని దాదాపు 3 కోట్ల మంది అదృశ్య ఓటర్లను,ఇల్లు లేదా ఊరు మారి ఇతర ప్రాంతాల్లో కొత్తగా ఫారం-6 ద్వారా ఓటు పొందిన 6.3 కోట్ల మంది పాత ఓట్లను,ఒకే వ్యక్తికి రెండు మూడు చోట్ల ఉన్న దాదాపు ఒక కోటి బోగస్ ఓటర్ కార్డులను తొలగించడం చట్టబద్ధమైన చర్య అని పేర్కొన్నారు. చనిపోయిన వారి మరియు బోగస్ ఓటర్ల పేర్లు తొలగించడాన్ని పట్టుకుని ఆందోళనలు చేయడం హాస్యాస్పదంగా ఉందని,18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి,ప్రాంతం మారిన వారికి ఫారం-6 ద్వారా కొత్తగా ఓటు హక్కు కల్పిస్తుంటే,సుప్రీంకోర్టు విచారణలో ఉన్న అంశాలపై ఓపిక పట్టకుండా అరాచక వాతావరణం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, బూత్ అధ్యక్షుడు సంఘ శంకర్, ముత్యాల మధు, ఎనుగంటి అజయ్,గుర్రం సాయికుమార్,జంగిల్ శ్రీకాంత్,జుట్టు మహేష్,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావం తీవ్రంగా వుంది రైతులు 2వ పంట వేయవద్దు

## ప్రభుత్వ ముఖ్య సలహాదారులు బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 జనం సాక్షి:** తెలంగాణ రాష్ట్రంలో ఏలినీనో ప్రభావం తీవ్రంగా ఉందని రైతులు రెండో పంట వేయవద్దని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో తాగడానికి నీళ్ళు కొందా మంటే కరెంటు దొరకడం లేదు,ఈ స్థితిలో యాసంగి పంటలు ఎవరు కూడా వేయవద్దు ,గ్రామ గ్రామాన ప్రత్యేక కమిటీలు ఏర్పాటు, నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వాడుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలి. పంటలు వేయకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావం తీవ్రంగా వుండడం వల్ల వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో వున్న ప్రధాన ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, కుంటల్లో కావల్సినంత నీరు నిల్వలు లేక పోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయని రాష్ట్ర ముఖ్య సలహాదారులు బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి తెలిపారు. దీనిపై అవసరమైన కార్యచరణ అమలు చేయడానికి ముఖ్యంగా పంటలు తాగునీరు, విద్యుత్ వంటి కీలక సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారని రాష్ట్ర ముఖ్య సలహాదారులు బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ముఖ్యంగా సింగూరు ప్రాజెక్టు కేవలం తాగు నీరు కోసమే ఉపయోగ పడుతుందన్నారు. అలాగే నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టలో ఆశించిన స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి లేక పోవడం వల్ల రైతులు మరియు ప్రజలు విద్యుత్‌ను సాగునీరు, తాగు నీరును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. సింగూరు ప్రాజెక్టు నుండి డిసెంబర్ 2026 వరకే నీరు అందుబాటులో వున్నాయి. సింగూరు ప్రాజెక్టు క్రింద ప్రత్నమ్య మార్గాల ద్వారా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారు లను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్య సలహాదారులు బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఎక్కడ కూడా నీటి సరఫరాలో లీకేజీలు లేకుండా నీరు వృదా కాకుండా అధికారులు వాటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు పొదుపుగా వాడుకోవాలని చెప్పారు. ఎల్‌నీనోతో రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభం నెలకొందని ఈ దృష్ట్యా ఈ రబీ సీజన్లో ఎలాంటి పంటలు వేయవద్దని రైతులకు సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎల్‌నీనో పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో తాగడానికి నీరు దొరకడం లేదు కొందామన్న విద్యుత్ దొరకడం లేదు ఇలాంటి పరిస్థితుల్లో పంటలు వేస్తే పరిస్థితులు మరి దారుణంగా వుండే ప్రమాదం వుందని రాష్ట్ర ముఖ్య సలహాదారులు బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో అధికారులు ముఖ్యంగా సాగునీటి శాఖ, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ, ఎంపిడీవోలు, ఎంఅర్ఒలు రైతు లను మరియు ప్రజలకు అవగాహన కల్పంచేం దుకు ప్రత్యేక కమిటీలు వేస్తూ గ్రామ పంచా యతీల ద్వారా దండోరా వేయించి అవగాహన కల్పించాలని రాష్ట్ర ముఖ్య సలహాదారులు బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి కోరారు. ప్రాజెక్టులలో నీరు లేకపోవడంతో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోయింది. ప్రస్తుతం పూర్తిగా సోలార్ విద్యుత్ ఉత్పత్తినే వాడుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎల్‌నీనో ప్రభావాన్ని గుర్తించిన రైతులు ప్రజలు పంటలు వేయకుండా సాగునీరు, తాగునీరు పొదుపుగా వాడుకునేందుకు ప్రభుత్వానికి అధికార యంత్రాంగానికి సహకరించాలని ప్రభుత్వ రాష్ట్ర ముఖ్య సలహాదారులు బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## ప్రజా ప్రభుత్వం వచ్చాకే పేదోడికి నిజమైన న్యాయం

### సుంకరి సురేష్ కాంగ్రెస్ నాయకులు

**భీంగల్ అక్టోబర్ 12 జనంసాక్షి:**
కొత్తగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులుఇవ్వడం జరిగింది.పేదవాడి ఆకలి తీర్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల సౌకర్యార్థం అందులో భాగంగానే నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడంజరుగుతుంది.ఇది మాటలు చెప్పే ప్రభుత్వం కాదు చేతలతో చేసి చూపించే కాంగ్రెస్ ప్రభుత్వం.ఇందిరమ్మ రాజ్యం వచ్చింది పేదోడి ఇంట్లో వెలుగులు నిండాయి అని కాంగ్రెస్ నాయకులు సుంకరి సురేష్ అన్నారు.

## భీంగల్‌లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

### రెండో రోజు గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**భీంగల్ అక్టోబర్ 12 జనం సాక్షి:**
భీంగల్ పట్టణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండో రోజు అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉదయం, సాయంత్రం వేళల్లో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గాయత్రి దేవి అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.అయ్యప్ప నగర్, శ్రీరామ్ నగర్, రాజారామ్ నగర్, విఘ్నేశ్వర కాలనీ తదితర ప్రాంతాల్లో నవరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా కాలనీల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్

# రాజీనామా చేయాలి

### గంభీరావుపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు డిమాండ్

**గంభీరావుపేట, అక్టోబర్ 12 (జనంసాక్షి):**
కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు.సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల కమిషన్, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. గంభీరావుపేట నుంచి ప్రారంభమైన ర్యాలీ ముస్తఫానగర్, దమ్మన్నపేట, గోరంటాల, రాజేశ్వరరావునగర్, సముద్రలింగాపూర్ మీదుగా సిరిసిల్ల వరకు కొనసాగింది.
ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమిషన్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో కుమ్మక్కై కోట్లాది మంది సామాన్య ప్రజల ఓట్లను చోరీ చేస్తోందని ఆరోపించారు. ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారుతాయని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని కోరారు.కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పర్శ హన్మాండ్లు స్పష్టం చేశారు.ఈ బైక్ ర్యాలీలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు హమీద్, మార్కెట్ డైరెక్టర్ ఏడవైన ప్రభాకర్, ఆజాం, ప్రసాదరావు, మల్లయ్య, రాజనరసింహారెడ్డి, మెడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా సాధన ఉద్యమ నాయకులకు ఘన సన్మానం

### 37 రోజుల ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకుల సేవలకు గుర్తింపు



**గంభీరావుపేట, అక్టోబర్ 13 (జనం సాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా సాధన కోసం ఉద్యమించిన నాయకులను గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఇరిగి భాను, మల్యాల రాజ్వీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా ఏర్పాటు కోసం 37 రోజులపాటు సాగిన ఉద్యమంలో నాయకులు చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. జిల్లా సాధన కోసం వారు చేసిన పోరాటం, అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. జిల్లా సాధన ఉద్యమంలో పాల్గొన్న నాయకుల సేవలను గుర్తుచేసుకుంటూ వారికి ఘనంగా సత్కారం నిర్వహించడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాధన కమిటీ మండల కన్వీనర్ ఎగదండి స్వామి, మాజీ జెడ్పీటీసీ నర్సా గౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సుమలత శర్మ, సుధాకర్ శర్మ, ఎల్ల బాపురావు, రామచంద్రారెడ్డి, ఏదాబోయిన రాజు, గుడికాడి బాలయ్య, జోగు సురేష్, బాబు రావు, ఎగదండి రవి, దోసల చంద్రం, ప్రభాకర్, నర్సింగరావు, అల్లేపు రమేష్, శ్రీనివాస్, కుతుబ్, కొత్తపల్లి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకుడు బండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో అన్నదానం

### దేవి నవరాత్రుల సందర్భంగా సేవా కార్యక్రమం

గంభీరావుపేట, అక్టోబర్ 13 జనం సాక్షి:
దేవి నవరాత్రులను పురస్కరించుకొని తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలోని మా వృద్ధుల అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు భోజనం అందించి సేవాభావాన్ని చాటుకున్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షురాలు సంకెపల్లి సుమలత శర్మ, సుధాకర్ శర్మ, టిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు సయ్యద్ సాదిక్, మైనారిటీ మండల నాయకులు అస్లాం ఖాన్, మక్బుల్ ఖాన్, అంజయ్య, సమీ తదితరులు పాల్గొన్నారు.
నవరాత్రుల పర్వదినాల్లో వృద్ధులకు అన్నదానం చేయడం ద్వారా సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చామని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మానవత్వం, సేవాభావం పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

### సాలూర మండలం

## హున్స గ్రామంలో బతుకమ్మ సంబరాలు

బోధన్, అక్టోబర్ 12 ( జనంసాక్షి ) : సాలూర మండలంలోని హున్స గ్రామంలో సోమవారం బతుకమ్మ వేడుకలను మహిళల ఉత్సాహం, సంప్రదాయాల నడుమ ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ మహిళలు ఆనందంగా బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపింది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్క మహిళ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ సాంప్రదాయ పాటలు పాడుతూ అమ్మవారిని కొలిచారు. అనంతరం గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివకుమార్, ఉప సర్పంచ్, పాలకవర్గం, బోధన్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీల శంకర్, అంగన్వాడి టీచర్ లావణ్య, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సెపక్ తక్రాలో జిల్లా మహిళల జట్టుకు రజతం

## పురుషుల జట్టుకు తృతీయ స్థానం.. రాణించిన జిల్లా క్రీడాకారులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 జనం సాక్షి:**
ఖమ్మం జిల్లా వైరాలో అక్టోబర్ 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించిన 12వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళలు, పురుషుల సెపక్ తక్రా టోర్నమెంట్‌లో నిజామాబాద్ జిల్లా జట్లు సత్తా చాటాయి. మహిళల విభాగంలో జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించి రజత పతకాన్ని కైవసం చేసుకోగా, పురుషుల విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని దక్కించుకుంది. మహిళల విభాగంలో నిజామాబాద్ జట్టు కరీంనగర్, రంగారెడ్డి, ఖమ్మం, మహబూబ్‌నగర్ జట్లపై వరుస విజయాలు సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్‌లో వరంగల్ జట్టుపై విజయం సాధించి ఫైనల్‌లో అడుగుపెట్టింది. ఫైనల్ పోరులో రంగారెడ్డి జట్టుతో చివరి వరకు హోరాహోరీగా తలపడిన నిజామాబాద్ జట్టు కేవలం రెండు పాయింట్ల తేడాతో ఓటమి పాలై రెండో స్థానంతో సరిపెట్టుకుంది. మహిళల విభాగంలో రిక్కిరెడ్డి, లక్కిరెడ్డి అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించారు. పురుషుల విభాగంలో నిజామాబాద్ జట్టు కరీంనగర్, మెదక్ జట్లపై విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్‌లో రంగారెడ్డి జట్టుతో జరిగిన పోరులో ఓటమి ఎదురవడంతో తృతీయ స్థానంలో నిలిచింది. జిల్లా క్రీడాకారులు పవన్ కళ్యాణ్, సాత్విక్, రుత్విక్, అనిష్ ప్రతిభ కనబరిచి జట్టుకు మూడో స్థానం అందించడంలో కీలకంగా నిలిచారు. టోర్నమెంట్ ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో సెపక్ తక్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిక్క శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మురళి, కార్యదర్శి మధు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామారావు, లిటిల్ పవర్ స్కూల్ కోఆర్డినేటర్ డాక్టర్ భూమేశ్వరరావు, సెపక్ తక్రా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్నాథ్ స్వామి, అంతర్జాతీయ క్రీడాకారులు శశిధర్ రెడ్డి, నాగార్జున, రామకృష్ణారెడ్డి, సదానందం, కుమార్, భాస్కర్, జూనియర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా మహిళల, పురుషుల జట్లు పతకాలు సాధించడంపై క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



# ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా పాలనా ప్రస్థానం

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 జనంసాక్షి:**
భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2026 అక్టోబర్ 7 నాటికి ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజా పాలనా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందమల్ల ఆనంద్ గౌడ్ పిలుపు మేరకు సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ ఓబీసీ మోర్చా ఇందూరు జిల్లా అధ్యక్షులు బొబ్బిలి వేణుగోపాల్ ఆధ్వర్యంలో దత్తత తీసుకున్న ప్రభుత్వ పాఠశాలలో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసి, విద్యాభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారిలో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, సేవా భావాన్ని సమాజంలో విస్తరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా పదాధికారులు ప్రకాష్ పాటిల్, ఒడ్డెన్న, గంగాధర్ యాదవ్, దిటి రమేష్, ఆమదు కృష్ణ, మరెడ్డి సురేష్, బొబ్బిలి రమేష్, ఎన్. సాయిలు, పురాణ సాయిలు, ఆర్మూర్ ఒడ్డెన్న, ఓదెల్లా సతీష్, రాజ్ కుమార్, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండగకు పెద్దచెరువులో ఏర్పాట్లు



**భిక్కనూరు అక్టోబర్ 12 (జనం సాక్షి):**
భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలో పెద్దచెరువులో సద్దుల బతుకమ్మ పండుగకు గ్రామంలోని మహిళలు, గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండడంతో ప్రజల సౌకర్యార్థం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. చెరువు పరిసర ప్రాంతాలలో పరిశు భ్రంగా ఉండేలా సిబ్బందితో శుభ్రత పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీవాణి వాసు యాదవ్, పంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి, వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి,బుచ్చయ్య, బాబు, రవి, బన్నీ,రవి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### భారత ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

### ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ డిమాండ్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 జనం సాక్షి:**
భారత ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నచీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియని రద్దు చేయాలని కోరుతూ నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు ఆకుల అరుణ మాట్లాడుతూ నేడు( ాఎఖీ ) పేరుతో దేశవ్యాప్తంగా వివాహానంతరం పేర్లు, నివాస చిరునామాలు మారిన మహిళలు, ఉపాధి నిమిత్తం వలస వెళ్లిన కార్మికులు, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేని పేద ప్రజలు తమ అర్హతను నిరూపించకపోవడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా అర్హులైన పౌరుల పేర్లు ఓటర్ జాబితాల నుంచి తొలగించబడే ప్రమాదం ఉంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలధారమైన సార్వత్రిక వయోజన ఓటు హక్కు స్ఫూర్తికి విఘాతం కలిగించే అంశంగా భావిస్తున్నాము. అలాగే 25 రాష్ట్రాలలో (ాఎఖీ) అమలు చేస్తూ14 కోట్ల ఓటర్లను తొలగించారని, దీనిలో దళితులు, ఆదివాసులు, ముస్లిమ్స్, క్రిస్టియన్, మైనార్టీ, ఓట్లేనని వారు అన్నారు, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మోదీశా ప్రభుత్వానికి ఏజెంట్ గా మారి ఎన్నికలను వారికి అనుకూలంగా మారుస్తున్నాడని ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు, తక్షణమే జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి భారతి, నగర అధ్యక్షురాలు లక్ష్మి, నగర కార్యదర్శి సంజన, ప్రగతి మహిళా సంఘం నాయకులు సురేఖ తదితరు లు పాల్గొన్నారు.

# రబీ సీజన్‌లో ప్రభుత్వము రైతాంగాన్ని ఆదుకోవాలి

## రైతాంగ సమస్యల పరిష్కారం కొరకై ఈరోజు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

## ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 జనంసాక్షి:**
రబీ ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకే ఎం ఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య కలెక్టర్ ఇలా త్రిపాటినీ కోరారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమంతటా ఎల్.ని. నో ప్రభావం వల్ల రైతులు వేసుకున్న పంటలు కొన్ని ప్రాంతాలలో ఎండిపోయినవి. మన జిల్లాలో అంత తీవ్రంగా లేకపోయినా చేతికి వస్తున్న పంటను కాపాడేందుకు నీళ్లందక కరెంటు కోతల వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని భూమయ్య అన్నారు.

పగటిపూటనే 12 గంటల కరెంటును సప్లై చేయాలి . అవసరమైతే గుత్ప, ఆలీసాగర్, లిఫ్టుల ద్వారా నీటిన విడుదల చేయాలి. రైతులకు ముందుగా అధికారులు చెప్పిన విధంగా రబి లో ఆరుతడు పంటలకు వెళ్లాలని అన్నారని ఇప్పుడేమో ప్రభుత్వం వద్దంటుంది అని వారు అన్నారు. కనీసం బోర్ల వద్ద, చెరువుల వద్ద, కొద్దిమేర కైనా ఆరుతడి పంటలకు అనుమతిని ఇవ్వాలని భూమయ్య అన్నారు. మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, నువ్వులు, పెసర, మినుములు, తదితర పంటలకు
×విత్తనాలు ాఅ.ాు రైతులకు×
ఉచితంగా మిగిలిన రైతులకు 80 శాతం సబ్సిడీతో అందించాలి. చెరుకు పంట కూడా ఆరుతడి పంట అయినందున ఔఊాఈ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించి రైతులకు చెరుకు పంట వైపు మళ్ళించాలి.

యంత్ర లక్ష్మీలో 80% సబ్సిడీలు యంత్రాలను రైతులకు అందించి వారిని సాగు వైపు ప్రోత్సహించాలి. పాత రుణాలు రీ షెడ్యూల్ చేసి కొత్తగా రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు, అందించాలి. పశుగ్రాసము కొరతను నివారించేందుకుగాను గడ్డి విత్తనాలను 80% సబ్సిడీతో రైతుకు అందించి పాడి పశువులను కాపాడాలని పశువులను, గొర్రె మేకలను కాపాడాలి.

మధ్యలో ఆగిపోయిన మంచి 21వ ప్యాకేజీ పనులను తగిన నిధులు కేటాయించి సత్వరమే పనులను ప్రారంభించి పూర్తి చేయాలి. ఈ ప్యాకేజీ కింద నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని 7 మండలాలు 77 గ్రామాలలో తాండలకు కలిపి 84 వేల ఎకరాలకు పంట సాగుకు నీరు అందించవచ్చు.

ఇప్పటికైనా ఎండిన పంటలు ఉంటే ఆ రైతు పంటను పరిశీలించి నష్టపరిహారం ఎకరానికి 35 వేల రూపాయలు అందించాలి ఇప్పటికే రైతు చేతికి వచ్చిన ధాన్యం వడ్లను నిలువ చేసుకొనేందుకుగాను గోదాములను కేటాయించి అట్టి దాన్యంపై 80% రుణం అందించాలని అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నే?రు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, కె. గోపాల్, అగ్గు చిన్నయ్య, రాపాని గంగాధర్, బి. సాయిలు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కార్మికులకు జరిగిన అన్యాయాలను వివరిస్తూ

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బృందం కరపత్రాల పంపిణీ ప్రచారం



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సోమవారం ఆర్జి 1 ఏరియాలోని జీడికే-11వ మైన్, ఓసీపీ-5 ప్రాజెక్టు, ఏరియా వర్క్ షాప్, సింగరేణి ఏరియా హాస్పిటల్, మరియు మిగతా బొగ్గు గనుల వద్ద ఈరోజు ఉదయం ఎమ్మెల్యే బృందం కరపత్రాలను పంపిణీ చేసింది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కార్మికులకు జరిగిన అన్యాయం, కార్మికుల హక్కులు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను కరపత్రాల ద్వారా కార్మికులకు వివరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థకు సంబంధించిన నిధుల వినియోగం, కార్మికుల ఆదాయపు పన్ను మినహాయింపు, సొంత ఇంటి పథకం, లాభాల వాటా చెల్లింపులు, మెడికల్ బోర్డు ద్వారా వారసత్వ ఉద్యోగాల కల్పన వంటి అంశాల్లో కార్మికులకు ఎదురైన సమస్యలను కరపత్రాల్లో ప్రస్తావించారు.అదేవిధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం చేపడుతున్న చర్యలను, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న అంశాలను వివరించారు. కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు, ఆదాయపు పన్ను మినహాయింపు, లాభాల వాటా చెల్లింపులు, వారసత్వ ఉద్యోగాల వంటి కీలక అంశాల పరిష్కారానికి కృషి చేస్తున్న విషయాలను తెలియజేశారు.సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, సంస్థ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తామని బృందం సభ్యులు తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం జరిగేలా కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ టీం సభ్యులు జనగాం శ్రీనివాస్ గౌడ్, అరగంట కృష్ణ, భాస్కర్ కిరణ్, పాకాల సాయికుమార్, బద్రి శంకర్, ఎల్.ఆంజనేయులు, గోషికె కనకయ్య, మండల రమేష్, దార సుశీల, రవికుమార్,కుమారస్వామి సంపత్,మామిడి శ్రీనివాస్ లతో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అనంతుల రాజుకు సత్యసాయి టెంపుల్ ఆధ్వర్యంలో సన్మానం

**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)అక్టోబర్ 12:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవా దళ్ ఉపాధ్యక్షులుగా నియమితులైన అనంతుల రాజును శ్రీ సత్యసాయి దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, అనంతుల రాజును శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్రస్థాయిలో పదవి లభించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సత్యసాయి సేవా సంస్థలో సేవలందిస్తూ, రాష్ట్రస్థాయిలో వాసవి సేవా దళ్ ఉపాధ్యక్షులుగా నియమితులు కావడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు మల్లయ్య, కిష్టయ్య, లక్ష్మీనారాయణ, మహేందర్ రెడ్డి, లక్ష్మణ్, తరుణ్, సరోజన, మంజుల, శారదతో పాటు చిన్నారులు అద్విత్, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# స్నేహితుల మధ్య జరిగిన గొడవలో ఒకరికి గాయాలు చికిత్స పొందుతూ మృతి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 జనంసాక్షి:** నిజామాబాద్ నగరంలోని 3 టౌన్ పరిధిలో న్యూ ఎన్జీవోస్ కాలనీ ప్రాంతంలో సెల్‌ఫోన్ విషయంలో ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన గొడవలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందాడని మూడవ టౌన్ ఎస్ఐ హరిబాబు తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 08 తెల్లవారుజామున సుమారు 03:30 గంటల సమయంలో, గంగోని వినోద్ మరియు అతని స్నేహితుడు జయంత్ మద్యం మత్తులో ఉండగా సెల్‌ఫోన్ విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో జయంత్ బండరాయితో గంగోని వినోద్ తలపై కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని,వెంటనే గాయపడిన వినోద్‌ను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారనీ తెలిపారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారనీ అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి వినోద్ మృతి చెందాడు.ఈ ఘటనకు సంబంధించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**భీంగల్ అక్టోబర్ 12 జనంసాక్షి:** భీంగల్ మండలం పల్లికొండ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో చౌడా తండాకు చెందిన రామావత్ రవి (38) మృతి చెందాడు.పోలీసుల అందించిన వివరాల ప్రకారం.. ఈ నెల 10న సాయంత్రం రవి తన నాలుగేళ్ల కుమారుడు జస్వంత్‌తో కలిసి భీంగల్ ఆసుపత్రికి వెళ్లి, కొత్త జూపిటర్ 125 స్కూటీపై స్వగ్రామానికి తిరిగి వస్తుండగా పల్లికొండ శివారులో స్కూటీ అదుపుతప్పి కిందపడిపోయారు. ఈ ఘటనలో రవికి తల, చేతికి గాయాలు కాగా, కుమారుడి ముఖానికి గాయాలయ్యాయి.క్షతగాత్రులను అంబులెన్స్‌లో నిజామాబాద్‌లోని సన్‌రైజ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ రవి ఈ నెల 11న రాత్రి మృతి చెందాడు. మృతుడి బావ ఫిర్యాదు మేరకు భీంగల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

# నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎరుకల సామాజిక వర్గానికి కేటాయించాలి

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరిన నందిపేట ఎరుకల సంఘం నాయకులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 జనంసాక్షి:** నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎరుకల సామాజిక వర్గానికి (ఎస్టీలకు) కేటాయించాలని నందిపేట మండల ఎరుకల సంఘం నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి తమ విజ్ఞప్తిని స్పష్టం చేస్తూ సంఘం ప్రతినిధులు కోరారు.మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠాన్ని ఎస్ టి కేటాయించడం ఎంతో హర్షనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నిజామాబాద్ నగర అధ్యక్షులుగా ఉన్న సుభాష్ జాదవ్‌కు ఈ పదవిని ఇవ్వాలని వారు బలంగా ఆకాంక్షించారు. సుభాష్ జాదవ్ పార్టీ కోసం చేస్తున్న సేవలను గుర్తించి, ఆయనకు ఈ కీలక పదవిని కట్టబెట్టాలని నాయకులు కోరారు. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్టీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్న ప్రభుత్వ ధ్యేయానికి అనుగుణంగా నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని సుభాష్ జాదవ్‌కు కేటాయించి సముచిత స్థానం కల్పించాలని వారు కోరారు.ఎరుకల సామాజిక వర్గం నాయకులు మద్దతు తెలుపుతూ నందిపేట ఎరుకల సంఘం అధ్యక్షులు దశరథ్ వనం, జనరల్ సెక్రటరీ గంగాధర్ వనం, ఉపాధ్యక్షులు మల్లు వనం, కార్యదర్శి దాసరి బద్రి, మరో ఉపాధ్యక్షులు దాసరి సాయిలు, కోశాధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి గట్కా పోటీల్లో నరహరికి రజత పతకం జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 జనంసాక్షి:** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-17 బాలుర గట్కా పోటీల్లో నిజామాబాద్ జిల్లా చందూర్ పాఠశాల విద్యార్థి బి. నరహరి రజత పతకం సాధించాడు. పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ చందూర్ పాఠశాలలో చదువుతున్న నరహరి తన ప్రతిభతో రాష్ట్రస్థాయిలో పతకాన్ని కైవసం చేసుకున్నాడు.ఈ విజయంతో నరహరి ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి గట్కా పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నాడు. ఈ విషయాన్ని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి అలివేణి మంగమ్మ వెల్లడించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నరహరిని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి అలివేణి మంగమ్మతో పాటు పాఠశాల పీడీ శ్రీనివాస్, గట్కా కోచ్ శ్రీనివాస్, పీడీలు గణేష్, వెంకట్ రాములు అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ నరహరి రాణించి పతకం సాధించాలని ఆకాంక్షించారు.



# ప్రజలకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు సమాచార హక్కు చట్టం



**యైటింక్లైన్ కాలనీ అక్టోబర్ 12, (జనంసాక్షి)** అక్టోబర్ 12న సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిన రోజును పురస్కరించుకుని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ ప్రకటన విడుదల చేశారు. పార్లమెంటు 2005 జూన్ 15న ఆమోదించిన సమాచార హక్కు చట్టం? 2005, అదే ఏడాది అక్టోబర్ 12 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ప్రభుత్వ శాఖల పనితీరు, ప్రజాధనం వినియోగం, అభివృద్ధి పనులు, ప్రభుత్వ నిర్ణయాలు, సంక్షేమ పథకాల అమలుపై సమాచారాన్ని తెలుసుకునే హక్కును ఈ చట్టం పౌరులకు కల్పించింది.పారదర్శకత, ప్రజా జవాబుదా రీతనం, బాధ్యతాయుత పాలనను ప్రోత్సహించడం చట్టం ప్రధాన ఉద్దేశం. దరఖాస్తు చేసుకున్న పౌరులకు సాధారణంగా 30 రోజుల్లో సమాచారం అందించాలి. సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే శక్తిని అందిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తోందని మహేష్ పేర్కొన్నారు.

# ఈ నెల 16న సి.ఈ.ఆర్. క్లబ్‌లో బతుకమ్మ ఫ్యామిలీ డే వేడుకలు

## మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

## ఆర్.జి-2 అధికార ప్రతినిధి నలివెలి వేణుగోపాల్



**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి) అక్టోబర్ 12:** సింగరేణి ఆర్.జి-2 ఏరియా పరిధిలోని యైట్ ఇంక్లైన్ కాలనీ సి.ఈ.ఆర్. క్లబ్‌లో ఈ నెల 16వ తేదీన బతుకమ్మ ఫ్యామిలీ డే వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్.జి-2 అధికార ప్రతినిధి నలివెలి వేణుగోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగగా బతుకమ్మకు విశిష్ట స్థానం ఉందన్నారు. ఆడబిడ్డలందరూ కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగను కాలనీలోని మహిళలందరూ ఐక్యంగా, సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో బతుకమ్మ ఫ్యామిలీ డే వేడుకలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా బతుకమ్మలను పేర్చడంతో పాటు బతుకమ్మ ఆటలు, ఆటపాటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే మహిళలకు ఆకర్షణీయమైన బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.కావున యైట్ ఇంక్లైన్ కాలనీలోని మహిళా సోదరీమణులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఫ్యామిలీ డే వేడుకలను విజయవంతం చేయాలని నలివెలి వేణుగోపాల్ కోరారు.

# కమిషనరేట్‌లో పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల నిర్వహణ

దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. దేశ శాంతిభద్రతలు, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ఓపెన్ హౌస్ కార్యక్రమాలు:**
పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసుల విధులు, ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, పోలీసుల ప్రతిభ, త్యాగాలను ప్రజలకు వివరించనున్నారు.

**వ్యాసరచన పోటీలు:**
పోలీస్ సిబ్బందికి రెండు కేటగిరీల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు.
కేటగిరీ?1: కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు
కేటగిరీ?2: ఎస్ఐ పై స్థాయి అధికారులకు
ఈ పోటీలను తెలుగు,ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో నిర్వహించనున్నారు. వ్యాసం 500 పదాలకు మించకూడదు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డులు అందజేయడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు.

**రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీలు:**
పోలీస్ అమరవీరుల స్మరణార్థం రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నారు. సైకిల్ ర్యాలీల్లో యువత, విద్యార్థులను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయనున్నారు.

**అమరవీరుల కుటుంబాల పరామర్శ:**
పోలీస్ అధికారులు అమరవీరుల కుటుంబాల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారిని పరామర్శించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నారు. అమరవీరుల విగ్రహాలు లేదా ఫొటోలు ఉన్న ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ స్థాయి లేదా అంతకంటే పై స్థాయి అధికారులు గ్రామ పెద్దలు,యువత, విద్యార్థుల సమక్షంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నారు.

**షార్ట్ ఫిల్మ్, ఫొటోగ్రఫీ పోటీలు:**
పోలీస్ అమరవీరుల త్యాగాలు,పోలీసుల విధులు ,ప్రతిభ, ప్రజల రక్షణ వంటి అంశాలపై యువత, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు షార్ట్ ఫిల్మ్,ఫొటోగ్రఫీ పోటీల్లో పాల్గొనాలని కమిషనర్ కోరారు. పాల్గొనేవారు 3 ఫొటోలు, 3 నిమిషాలకు మించని షార్ట్ ఫిల్మ్ రూపొందించి సమర్పించాలి. ఫొటోలు 10ణ8 అంగుళాల పరిమాణంలో ఉండాలి. షార్ట్ ఫిల్మ్‌ను పెన్‌డ్రైవ్‌లో పూర్తి వివరాలతో అందజేయాలి. కమిషనరేట్ స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ షార్ట్ ఫిల్మ్స్,ఫొటోలను రాష్ట్రస్థాయి పోటీల కోసం డీజీపీ కార్యాలయం, హైదరాబాద్‌కు పంపించనున్నారు. ఫొటోలు,షార్ట్ ఫిల్మ్‌లను అక్టోబర్ 23వ తేదీ సాయంత్రంలోగా స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బి) కార్యాలయంలో అందజేయాలి.

**అవగాహన కార్యక్రమాలు:**
అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు ప్రజా ప్రదేశాల్లో పోలీస్ కళాబృందం ద్వారా పోలీస్ అమరవీరుల త్యాగాలను తెలియజేసే పాటలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ప్రధాన కూడళ్లలో పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయనున్నారు.

**అక్టోబర్ 21న స్మృతి పరేడ్..**
అక్టోబర్ 21న పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా "స్మృతి పరేడ్", "పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించనున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.



# పేదింటి సొంతింటి కలకు ఇందిరమ్మ ఇళ్లతో భరోసా

**సిరికొండ, అక్టోబర్ 12 (జనంసాక్షి):**
పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అండగా నిలుస్తోందని జగదాంబ తాండా గ్రామ సర్పంచ్ మాలవత్ సుగుణ అన్నారు. జగదాంబ తాండా గ్రామపంచాయతీ పరిధిలోని రూప్లా తాండాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారు మాలవత్ కళావతి ఇంటి నిర్మాణానికి సోమవారం ఆమె భూమి పూజ నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు ఇంటి నిర్మాణ పనులకు ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలవత్ సుగుణ మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంత ఇల్లు ఉండాలనే కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫాషా, కాంగ్రెస్ నాయకులు కిషన్, మోహన్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి..

### వారసుల కోసం పోలీసుల వెతుకులాట

### కరీంనగర్ బస్టాండ్ వద్ద స్పృహతప్పి పడిపోవడంతో ఆసుపత్రికి తరలింపు

### కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులను సంప్రదించాలని విజ్ఞప్తి

**కరీంనగర్, అక్టోబర్ 12 (జనంసాక్షి):**



కరీంనగర్ బస్టాండ్ వద్ద స్పృహతప్పి పడిపోయిన గుర్తుతెలియని వ్యక్తిని స్థానికులు 108 అంబులెన్స్ సిబ్బంది సహాయంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం. విచారణలో అతని పేరు నారాయణ అని తెలిసినప్పటికీ, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతుడి వయస్సు సుమారు 61 సంవత్సరాలు కాగా, ఎత్తు 5 అడుగుల 8 అంగుళాలు, చామన ఛాయతో ఉన్నాడు. మృతి సమయంలో తెలుపు రంగు టీషర్ట్, తెలుపు రంగు లుంగీ ధరించి ఉన్నాడు. ప్రస్తుతం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడి వివరాలు తెలిసినవారు, బంధువులు లేదా వారసులు ఎవరైనా ఉంటే కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

**సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 87126 7076187125 74721**

# రహదారులపై పంటలు ఆరబెట్టవద్దు

### ప్రమాదాలకు కారణమైతే చట్టపరమైన చర్యలు

### జక్రాన్‌పల్లి ఎస్ఐ జి. మహేష్ హెచ్చరిక

**జక్రాన్‌పల్లి అక్టోబర్ 12 (జనంసాక్షి):**



జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతులు రహదారులపై మొక్కజొన్న, వరి ధాన్యం , ఇతర పంట ఉత్పత్తులను ఆరబెట్టవద్దని ఎస్ఐ జి. మహేష్ సూచించారు. రహదారు లపై వాహనా ల రాకపోకలు నిరంతరం కొనసాగుతుంటా యని, రోడ్లపై పంటలను ఆరబెట్టడం వల్ల వాహనదారులకు ఇబ్బందులు కలగడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో రహదారులపై పంటలు ఆరబెట్టడం వాహనదారులకు ప్రమాదకరంగా మారుతుందని పేర్కొన్నారు. రహదారులపై పంటలు ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడవచ్చని, తద్వారా బాధిత కుటుంబాలు తీవ్ర విషాదానికి గురవుతాయని అన్నారు. కావున రైతులందరూ తమ పంటలను రహదారులపై కాకుండా సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే ఆరబెట్టాలని, ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్ఐ కోరారు. రహదారులపై పంటలను ఆరబెట్టి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. రోడ్డు ప్రమాదాల నివారణకు రైతులు పోలీస్ శాఖకు సహకరించాలి.

# అనారోగ్యంతో బాధపడుతున్న కూర శివాన్ష్ కి మంత్రి శ్రీధర్‌బాబు భరోసా

**రామగిరి, అక్టోబర్ 12, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కూర నాగరాజు కుమారుడు శివాన్ష్ న్యూరో కి సంబంధించిన వ్యాధితో బాధపడగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని కల్వచర్ల ప్రజాప్రతినిధుల ద్వారా సంప్రదించగా వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. సంబంధిత ఎల్ఓసీ పత్రాలను హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన ఆసుపత్రి సహాయకులు అందజేసినట్లు వెల్లడించారు. వైద్య చికిత్స సమయంలో ఆర్థికంగా అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కూర నాగరాజు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల సహకారం అందడం తమకు ఎంతో ధైర్యాన్నిచ్చిందని పేర్కొన్నారు.




# ముస్త్యాలలో మద్యపాన నిషేధం.. అవగాహన ర్యాలీ

**రామగిరి, అక్టోబర్ 12, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మద్యపాన నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. "తాగటం నీకు ఆనందం కావచ్చు... కానీ అది నీ కుటుంబానికి విషాదం" అనే నినాదంతో గ్రామ సర్పంచ్ సుంకరి మహేష్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు ర్యాలీ చేపట్టి, మద్యం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి మహేందర్, ఉప సర్పంచ్ బాసినేని వినోద, పంచాయతీ కార్యదర్శి ఆసియా నిషత్, వార్డు సభ్యులు నీలం శ్రీనివాస్, డేగ సందీప్ కుమార్, సుందిళ్ల శారద, గోషిక రాజనర్సయ్య, జనగామ కనకతారా, గుమ్మడి మల్లయ్య, ఎంఎల్ హెచ్ పి రూప, ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్ నీలా, అంగన్వాడీ టీచర్ నాగమణి, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్, గ్రామ మహిళలు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులకు మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ పరామర్శ

### ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి వెల్లడి

**చిగురుమామిడి అక్టోబర్ 12 (జనంసాక్షి):**
మండలంలోని చిన్నముల్కనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జెపిఆర్ ఫౌండేషన్ చైర్మన్,ప్రముఖ సామాజిక సేవకులు ముప్పిడి జయప్రకాష్ రెడ్డి తండ్రి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఇంద్రారెడ్డి ఇటీవల మృతి చెందాగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ వారి కుమారులైన ముప్పిడి జయప్రకాష్ రెడ్డి, సత్యప్రకాష్ రెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. ఇంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఇంద్రారెడ్డి మృతికి గల కారణాలను,కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంద్రారెడ్డి ప్రధానోపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలిపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. గతంలో ముల్కనూర్ గ్రామాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకున్న సమయంలో,గ్రామాభివృద్ధి కోసం ఇంద్రారెడ్డి అన్ని రకాలుగా ఎంతో సహకరించారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అలాంటి ఆదర్శవంతమైన మంచి మనిషి ఈరోజు మన మధ్య లేకపోవడం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మెడికేర్ హాస్పిటల్ చైర్మన్ ముప్పిడి రాజశేఖర్ రెడ్డి,మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ ముప్పిడి నరసింహారెడ్డి, నాయకులు పెసరి రాజేశం,భూస అయిలయ్య, ముప్పిడి రాజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు



తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా అన్ని డివిజన్లు అభివృద్ధి

## నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి..

**అంతర్గాం, జనంసాక్షి :**
పార్టీలకు అతీతంగా అన్ని డివిజన్ లను ఏక కాలంలో అభివృద్ధి చేస్తున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. సోమవారం 60 వ డివిజన్ మారుతీ నగర్ వాటర్ ట్యాంక్ వద్ద సి సి రోడ్డు నిర్మాణ పనులను డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పది ఏళ్లుగా అభివృద్ధిలో వెనుక బడి ఉన్న రామగుండం లో ఎంఎల్ఏ గా రాజ్ ఠాకూర్ ఎన్నికైన తరువాత ఆయన నేతృత్వంలో ప్రజలకు సంపూర్ణ మౌళిక వసతులు కల్పించే దిశగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు . డి ఎం ఎఫ్ టి నిధులు రూ 11 కోట్లలో భాగంగా సుమారు 50 లక్షలు వెచ్చించి మారుతి నగర్ హనుమాన్ దేవాలయం నుండి వాటర్ ట్యాంక్ వైపు "వై జంక్షన్ ' మాదిరిగా రోడ్ నిర్మిస్తున్నామని అన్నారు. ముప్పది సంవత్సరాల పాటు మన్నిక గా ఉండేలా అత్యంత నాణ్యత తో రోడ్డు నిర్మాణం



చేపడుతున్నామని అన్నారు. డివిజన్ లో మిగిలిన సమస్యకు కూడా ఒక్కటొక్కటిగా అన్నీ పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి స్థానిక నాయకులు మేకల అబ్బాస్ ,నగర పాలక సంస్థ ఎ. ఇ తేజస్విని , టి పి ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా మేయర్ , డిప్యూటీ మేయర్ లు మారుతి నగర్ లో ప్రతిష్టించిన దుర్గా దేవి మాత మండపాన్ని సందర్శించి అమ్మ వారికి మొక్కులు సమర్పించారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో సింగరేణి హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

## ట్రైయాథ్లాన్-బి విభాగంలో ద్వితీయ స్థానం.. రజత పతకం కైవసం

**8 ఇంక్లైన్ కాలనీ, అక్టోబర్ 12 (జనంసాక్షి):**
సింగరేణి కాలరీస్ హైస్కూల్, సెక్టార్-3, ఎనిమిదో ఇంక్లైన్ కాలనీకి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి పూరం హవీష్ కుమార్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, పెద్దపల్లి జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు.కుమురం భీం ఆసిఫాబాద్‌లోని టీజీఎంఎస్‌ఎస్‌లో ఈ నెల 11న నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్-జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ (పద్నాలుగేళ్లలోపు విభాగం)లో హవీష్ కుమార్ పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించాడు. ఈ పోటీల్లో ట్రైయాథ్లాన్-బి విభాగంలో భాగంగా నిర్వహించిన పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్ పోటీల్లో సత్తా చాటి 2,305 పాయింట్లతో ద్వితీయ స్థానం సాధించాడు. ఈ విజయంతో రజత



పతకంతో పాటు ప్రతిభా ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నాడు.విద్యార్థి సాధించిన విజయంపై ఏరియా జనరల్ మేనేజర్ టి. లక్ష్మీ పతిగౌడ్, పాఠశాల కరస్పాండెంట్ వేణుగోపాల్, ప్రిన్సిపల్ ఎం.టి. స్వర్ణలత హర్షం వ్యక్తం చేస్తూ హవీష్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థికి శిక్షణ అందించిన పీడీ దేవిక, పీఈటీ సురేష్‌లను సైతం అభినందించారు.

# మహిళా భవన్ నిర్మించాలి..

- ❍ మహిళలకు ఆత్మగౌరవ వేదిక కల్పించాలి..
- ❍ 41వ డివిజన్‌లో మహిళా భవన్ నిర్మాణానికి కార్పొరేషన్ అధికారులు, పాలకవర్గం తక్షణమే చర్యలు చేపట్టాలి..
- ❍ రామగుండం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీకి విజ్ఞప్తి..
- ❍ సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా భవన్ నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని, మా డివిజన్లో ఖాళీగా ఉన్న స్థలం లో మహిళా భవన్ నిర్మించాలని రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీకి సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య వినతి పత్రాన్ని అందజేశారు. మహిళలు స్వయం సహాయక సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడానికి, మహిళా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి, యువతులకు నైపుణ్య శిక్షణ అందించడానికి, మహిళల్లో చైతన్యం పెంపొందించడానికి మహిళా భవన్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని సూర్య అభిప్రాయపడ్డారు. మహిళా సాధికారత గురించి ప్రసంగాలకే పరిమితం కాకుండా, మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై పాలకవర్గం దృష్టి సారించాలి అని డిమాండ్ చేసారు. మహిళల అభివృద్ధికి తోడ్పడే మహిళా భవన్ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయకుండా కార్పొరేషన్కు సాంక్షన్ అయిన మహిళా భవన్ ను ఎల్బీనగర్ లోనే నిర్మించాలని కోరారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పాలకవర్గం 41వ డివిజన్‌లో మహిళా భవన్ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి, సంబంధిత కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదనను చేర్చి, నిర్మాణ పనులు ప్రారంభించేలా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారుమహిళల సంక్షేమం మాటల్లో కాదు.. చేతల్లో చూపించాలి అని కోరారు. ఈ మహిళా భవన్ నిర్మాణం వల్ల 41వ డివిజన్ తో పాటు చుట్టుపక్కల ఉన్న డివిజన్ల మహిళలకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.

# ప్రజావాణికి మూడు ఫిర్యాదులు.. పరిష్కారానికి సంబంధిత శాఖలకు బదిలీ

**సిరికొండ, అక్టోబర్ 12 (జనంసాక్షి):**
సిరికొండ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మూడు ఫిర్యాదులు అందినట్లు నోడల్ అధికారి, ఎంపీడీవో రఫీ అహ్మద్ తెలిపారు. ప్రజావాణిలో ఇంటికి సంబంధించిన సమస్యపై ఒక ఫిర్యాదు, రెవెన్యూ శాఖకు సంబంధించి ఒక ఫిర్యాదు, పోలీస్ శాఖకు సంబంధించి మరో ఫిర్యాదు అందినట్లు పేర్కొన్నారు. మొత్తం మూడు ఫిర్యాదులను పరిశీలించి, సమస్యల పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ రావు, ఎంపీవో



తరచంద్, హౌసింగ్ ఏఈ అనూష, ఏవో నర్సయ్య, ఏపీఎం సువర్ణ, వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, ఫిర్యాదుదారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులదే బాధ్యత

- ❍ దసరా, బతుకమ్మ పండుగల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..
- ❍ ఇళ్ల భద్రత విషయంలో నిర్లక్ష్యం వద్దు ..
- ❍ అనుమానాస్పద వ్యక్తులు, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై నిఘా ఉంచాలి..
- ❍ పిల్లల సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరం..
- ❍ గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
దసరా సెలవులు, బతుకమ్మ పండుగల నేపథ్యంలో ప్రజలు తమ ఇళ్ల భద్రత, పిల్లల రక్షణ, సైబర్ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి సూచించారు . ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లే అవకాశాన్ని ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే వ్యక్తులు సంచరించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలి.ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా సూచనలు.

**ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..**

దసరా సెలవులకు సొంత ఊర్లకు వెళ్లే ముందు ఇంటి తలుపులు, కిటికీలు సక్రమంగా తాళం వేసి ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలి.బతుకమ్మ ఆడేందుకు లేదా ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లేటప్పుడు ఇంటి భద్రత విషయంలో నిర్లక్ష్యం చేయకూడదు.ఇంట్లో విలువైన వస్తువులు, నగదు, బంగారు ఆభరణాలను బహిరంగంగా కనిపించే ప్రదేశాల్లో ఉంచకూడదు.ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని తెలియని వ్యక్తులకు తెలియజేయకూడదు. అనుమానాస్పద వ్యక్తులు, నంబర్ ప్లేట్ లేని వాహనాలు లేదా అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.కాలనీలు, అపార్ట్‌మెంట్లు, వీధుల్లో నివసించే ప్రజలు పరస్పరం అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద కదలికలను పోలీసుల దృష్టికి తీసుకురావాలి.

సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టిన వేయాలి. ఇంటిముందు, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.

**మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదు..**

దసరా సెలవుల సమయంలో పిల్లలు స్నేహితుల ఇళ్లకు, బంధువుల ఇళ్లకు వెళ్తామని చెప్పి ద్విచక్ర వాహనాలు, కార్లు నడిపే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి.మైనర్ పిల్లలకు బైకులు, కార్లు ఇవ్వకూడదు. పిల్లల ఒత్తిడికి లొంగి వాహనాలు అప్పగించడం వారి ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదకరం.పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో వెళు తున్నారు అనే విషయాలపై తల్లిదండ్రులు తగిన పర్యవేక్షణ ఉంచాలి.ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగం, రహదారి భద్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలి.మైనర్ల వాహన వినియోగాన్ని ప్రోత్సహించకుండా బాధ్యతాయుతమైన తల్లిదండ్రులుగా వ్యవహరించాలి.పిల్లల సోషల్ మీడియా వినియోగంపై నిఘా ఉంచాలి..సెలవుల సమయంలో పిల్లలు ఎక్కువ సమయం సెల్‌ఫోన్లతో గడపకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి.సోషల్ మీడియా వేదికలపై వ్యక్తిగత ఫొటోలు, కుటుంబ వివరాలు, ఇంటి చిరునామా, ప్రయాణానికి సంబంధించిన సమాచారాన్ని బహిరంగంగా పోస్ట్ చేయకుండా పిల్లలకు సూచించాలి.తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించడం, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం పట్ల అప్రమత్తంగా ఉండాలి.తెలియని నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులు, ఫైల్స్‌ను తెరవకూడదు. ఓటిపిలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించకూడదు.సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన ఫొటోలను సైబర్ నేరగాళ్లు మార్ఫింగ్ చేసి, నకిలీ ఖాతాల ద్వారా దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున వ్యక్తిగత ఫొటోల షేరింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.ఆన్‌లైన్‌లో ఎవరైనా బెదిరించినా, వేధించినా లేదా అనుమానాస్పదంగా ప్రవర్తించినా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు తెలియజేయాలి.పిల్లలకు ఇంటర్నెట్ భద్రతపై అవగాహన కల్పిస్తూ, వారి ఆన్‌లైన్ కార్యకలాపాలపై తల్లిదండ్రులు బాధ్యతాయుతమైన పర్యవేక్షణ కొనసాగించాలి.ప్రయాణాల సమయంలో అప్రమత్తంగా ఉండాలి ,

**విలువైన వస్తువుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..**

దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా బస్సులు, రైళు ,, రద్దీగా ఉండే ప్రయాణ ప్రదేశాల్లో ప్రయాణించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలిప్రయాణ సమయంలో బంగారు ఆభరణాలు, నగదు, సెల్‌ఫోన్లు, హ్యాండ్ బ్యాగులు, ఇతర విలువైన వస్తువుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. రద్దీ ప్రదేశాల్లో జేబు దొంగతనాలు (పిక్‌పాకెటింగ్), సెల్‌ఫోన్లు, హ్యాండ్ బ్యాగులు, ఇతర బ్యాగుల చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.విలువైన వస్తువులను నిర్లక్ష్యంగా ఉంచకూడదు. బ్యాగులు, పర్సులు, సెల్‌ఫోన్లను ఎల్లప్పుడూ తమ ఆధీనం లోనే ఉంచుకోవాలి.ప్రయాణ సమయంలో అనుమానా స్పదంగా సంచరించే వ్యక్తులు, అనుమానాస్పద కార్యక లాపాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపం లోని పోలీసులకు సమాచారం అందించాలి.దొంగతనం జరిగిన సందర్భంలో స్వయంగా ప్రమాదంలో పడకుండా పోలీసులకు సమాచారం అందించి, వారి సహాయం పొందాలి.పండుగల సమయంలో ప్రజల భద్రతకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలకు కారణమయ్యే అవకాశం ఉంది. కాబట్టి భద్రతా సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలి.ప్రజల భద్రతే పోలీసుల ప్రాధాన్యత. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని, కుటుంబ సభ్యులందరితో దసరా, బతుకమ్మ పండుగలను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని కోరారు.



## నూతన సొసైటీ చైర్మన్లకు ఘన సన్మానం

సదాశివనగర్, అక్టోబర్ 12 (జనంసాక్షి): సదాశివనగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సొసైటీ చైర్మన్లను అధికారులు ఘనంగా సన్మానించారు. సదాశివనగర్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్, అడ్లూరు ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ లింగగౌడ్, పద్మాజివాడి సొసైటీ చైర్మన్ రూపేందర్ రెడ్డి, ఉత్తునూర్ సొసైటీ చైర్మన్ సురేందర్ లను అధికారులు శాలువాలు కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్లకు అభినందనలు తెలియజేస్తూ, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులు, సొసైటీ సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. సహకార సంఘాల అభివృద్ధికి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన చైర్మన్లు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన సర్పంచ్ వరలక్ష్మి సంతోష్

సిరికొండ, అక్టోబర్ 12 జనంసాక్షి: సిరికొండ మండలంలోని తాళ్ల రామడుగు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు గ్రామ సర్పంచ్ వరలక్ష్మి సంతోష్ ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు కావడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేసుకునే అవకాశం కల్పిస్తున్న ప్రభుత్వానికి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ వరలక్ష్మి సంతోష్ మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకొని ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బాకారం రవి, వార్డు సభ్యుడు పెండ్లి రాజేశ్వర్, గ్రామ కార్యదర్శి సుమన్, నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన సీఐ రామన్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం.. ముందస్తు దసరా శుభాకాంక్షలు

సిరికొండ, అక్టోబర్ 12 (జనంసాక్షి): ధర్పల్లి?సిరికొండ మండలాల నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. రామన్‌ను నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాము మొట్టల, హుస్సేన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తినేటి జీవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ రామన్‌కు శాలువా కప్పి సత్కరించి, నూతన బాధ్యతలు స్వీకరించినందుకు అభినందనలు తెలిపారు. అలాగే ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సీఐకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, ఆయన ఆధ్వర్యంలో మండలాల్లో శాంతిభద్రతలు మరింత మెరుగ్గా కొనసాగాలని ఆకాంక్షించారు.



# కామారెడ్డిలో ఈ నెల 16న సీనియర్ బాలికల కబడ్డీ జట్టు ఎంపికలు

### 75 కేజీల లోపు బరువు ఉన్న బాలికలు అర్హులు ?

### కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ రాజన్న

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (జనంసాక్షి) కామారెడ్డి జిల్లాలో 73వ సీనియర్ బాలికల కబడ్డీ జట్టు ఎంపికలను ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్నట్లు కామారెడ్డి కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభావంతులైన బాలికలను ఎంపిక చేసేందుకు ఈ ఎంపికలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.కామారెడ్డి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఈ నెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు ఎంపికల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. కబడ్డీ పోటీల్లో పాల్గొనాలనుకునే బాలికలు తప్పనిసరిగా 75 కిలోల లోపు బరువు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారిణులు తమ పదో తరగతి ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. అవసరమైన పత్రాలతో నిర్ణీత సమయానికి ఎంపికల కేంద్రానికి చేరుకోవాలని కోరారు.

### గన్నేరువరంలో ఘనంగా శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

గన్నేరువరం, అక్టోబర్ 12 (జనంసాక్షి): గన్నేరువరం మండల కేంద్రంలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా రిటైర్డ్ ఎస్సై బుర్ర ఎల్లయ్య గౌడ్ సతీమణి సంధ్యారాణి, కుమారుడు సాయి రోహన్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి అమ్మవారి కండువా కప్పి సత్కరించారు. అనంతరం రిటైర్డ్ ఎస్సై మాట్లాడుతూ.. యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా దుర్గామాత ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## 10వ వార్డు తాగునీటి సమస్యకు చెక్

### మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభం

సిరికొండ అక్టోబర్ 12 (జనంసాక్షి): సిరికొండ గ్రామంలోని 10వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సర్పంచ్ మల్లెల సాయిచరణ్ తక్షణ చర్యలు చేపట్టారు. వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉందని గుర్తించిన ఆయన, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. నిర్మాణం పూర్తికావడంతో సోమవారం సర్పంచ్ మల్లెల సాయిచరణ్, ఉప సర్పంచ్ గ్యామ శోభన్‌తో పాటు పాలకవర్గ సభ్యులు కలిసి మినీ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. వార్డులో తాగునీటి సమస్యను గుర్తించి మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలకు నీటి సరఫరా సులభతరం కానుంది. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో భాగంగా ఈ ట్యాంక్ ఏర్పాటు చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లిపురం కిషన్, ఎరుకల నరసయ్య, కనగందుల మురళి, ఇందూరి అమృత, కొలిపాక అశ్విని, బోడలత, కానపురం సునీత, అల్లిపురం శంకర్‌తో పాటు నాయకులు రమేష్, బాలరాజు, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

### అన్నపూర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరల పంపిణీ



ముస్తాబాద్ అక్టోబర్ 12 (జనం సాక్షి) ముస్తాబాద్ మండలం అన్నపూర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ. కీర్తిశేషులు మద్దివేని కిషన్ కీర్తిశేషులు తుపాకుల బాలయ్య జ్ఞాపకార్థంగా మద్దిలేని స్వరూప అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ లోని మహిళా వృద్ధులకు పండుగ సందర్భంగా చీరలు పంచడం జరిగింది వారికి ఫౌండేషన్ సభ్యుల తరఫున ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ ఫౌండేషన్ నిర్వాహకులు కూర సావిత్రి, పద్మ, బొప్ప విజయ, మహిళలు పాల్గొన్నారు.

# నకిలీ ఓట్లు, మరణించిన వారి ఓట్లు తొలగించవద్దా..?

### ○ఎస్ఐఆర్ ప్రక్రియ పై గందరగోళం సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందడమే కాంగ్రెస్ లక్ష్యం..

### ○ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పై కాంగ్రెస్, సిజెపి ఆందోళనలు సరికాదు:బిజెపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్

గన్నేరువరం, అక్టోబర్ 12 (జనంసాక్షి): కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ( ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తూ విషప్రచారం చేస్తున్నాయని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై గందరగోళం సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందడమే కాంగ్రెస్ ఏకైక లక్ష్యమని బిజెపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిజెపి ప్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కాంగ్రెస్ , సిజెపి ప్రతిపక్షాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం భారత ఎన్నికల సంఘం బిజెపి ప్రభుత్వం పై చేస్తున్న అసత్య ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఓటర్ల జాబితాను పూర్తి పారదర్శకంగా, జవాబుదారీతనంతో నకిలీ ఓట్లను తొలగించి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే 'ఎస్ ఐ ఆర్' ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సర్ పై అనవసర రాద్ధాంతం చేయడమే లక్ష్యంగా వ్యవహారాలు చేస్తున్న కాంగ్రెస్, సిజెపి వైఖరి పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నకిలీ ఓట్లు , మరణించిన వారి ఓట్లు తొలగించవద్ద అని ఆయన ప్రశ్నించారు.ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఇదేమి ప్రథమం కాదని, భారత ఎన్నికల సంఘం గతంలో 1952, 1957, 1961, 1965?66, 1983?84, 1987?89, 1992?95 2002?2004 లలో ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియను నిర్వహించిందని గుర్తు చేశారు. సుదీర్ఘ విరామం తర్వాత 2025 మరియు 2026 లలో దేశవ్యాప్తంగా వివిధ దశల్లో ఈ సర్ " సర్వేను చేపట్టిందన్నారు.. అయితేప్రతిపక్ష పార్టీలు ఓటర్లలో గందరగోళం సృష్టించి ఓటు బ్యాంకు రాజకీయం చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు చేపట్టిన ఈ ప్రక్రియను రాజకీయం చేయడం సరికాదన్నారు. బిజెపి ఓట్ చోరీ చేస్తుందని మాట్లాడుతున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఓట్ చోరీ తోనే గెలిచి 50 ఏళ్లు దేశాన్ని పాలించిందా..? అనే విషయాన్ని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను గందరగోళానికి గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలని ఏకైక ఎజెండాతో కాంగ్రెస్ దేశ వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేస్తుందని ఆయన ఆరోపించారు. పూర్తి పారదర్శకతతో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై , చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలంతా గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీ కేంద్రంగా ఆందోళనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, సిజెపీలు ఈ విషయంలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను, వైఖరిని విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి చంద్ర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పుల్లెల రాము, నాయకులు బండి తిరుపతి,మునిగంటి లింగయ్య,మునిగంటి సత్తయ్య, బూట్ల సంపత్, పుల్లెల జగన్మోహన్, సందనవేణి ప్రశాంత్, మాడుగుల రామకృష్ణారెడ్డి, ఎలేటి శేఖర్ రెడ్డి, గంట గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజ మార్గం లోక్ అదాలత్ లతో సమ న్యాయం - జడ్జి దుర్గం గణేశ్




సుల్తానాబాద్,అక్టోబర్ 12(జనంసాక్షి) : రాజీ మార్గమే రాజ మార్గం అని,లోక్ అదాలత్ లతో ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు.శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు.కక్షిదారులు వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఇరు వర్గాలు రాజీ ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇరువర్గాలు రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. లోక్ అదాలత్ తీర్పులపై ఎలాంటి అప్పీలు ఉండదని తెలిపారు.ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు,చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి దాదాపు 1210 కేసులు పరిష్కారం అయ్యాయని కోర్టు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ఏజీపీ దూడం ఆంజనేయులు,సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య,, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ,సంయుక్త కార్యదర్శి గుడ్ల వెంకటేష్‌లతో పాటు పలువురు న్యాయవాదులు,కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పల్లె దవఖానాలో అమర్చినఎక్స్రే మిషన్

సుల్తానాబాద్,అక్టోబర్ 12(జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలోని, ఏడవ వార్డులో, ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో,ప్రజల ఆరోగ్యానికి సంబంధించి ఉచిత పరీక్షలు చేసుకునే విధంగా చెస్ట్ కు సంబంధించిన ఎక్రే మిషన్ ను యాదవ నగర్లోని హెల్త్ సెంటర్లో అమర్చడం జరిగింది.ఎక్రే మిషన్ ను వార్డ్ కౌన్సిలర్ వరప్రదీప్ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు కృష్ణ, ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో. డాక్టర్ షాబాద్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సింధుజ,రోజా హెల్త్ సూపర్వైజర్ రాజేశ్వరరావు,ఏ.ఎన్.ఎం సరస్వతి.ఆశా వర్కర్లు మరియమ్మ,రమా,స్వప్న తో పాటు ప్రజలు పాల్గొన్నారు.



## భాకం!! ఒక్కసారి చెప్తే!! 100 సార్లు చెప్పినట్టే!!

**- మహిళలకు బాకం వరాల జల్లు!! - బతుకమ్మ పండుగ సందర్భంగా సౌండ్ బాక్స్ ల పంపిణీ**

**- దాదాపు రెండు లక్షల సొంత ఖర్చుతో - 1,50,000తో దుర్గామాత షెడ్డు నిర్మాణం -**

**ఎన్నికల హామీలు నెరవేర్చుతున్న ఆరవ వార్డు కౌన్సిలర్ భాకంసాయికిరణ్ యాదవ్**

**సుల్తానాబాద్,అక్టోబర్ 12(జనంసాక్షి) :**

ఆరవ వార్డు మహిళలకు ఆ, కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్, వరాల జల్లు కురిపించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెనువెంటనే అమలు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రానికే పెద్ద పండుగ అయినటువంటి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఆరవ వార్డు మహిళలు అడిగినదే తడవుగా, బాకం ఒక్కసారి చెప్పితే 100 సార్లు చెప్పినట్టే నన్నట్లు, అడిగిన వెంటనే అమలు చేస్తూ, దాదాపు రెండు లక్షల రూపాయలు వెచ్చించి బతుకమ్మ సంబరాలకు సౌండ్ బాక్స్ సిస్టమ్స్ తన సొంత డబ్బులు వెచ్చించి అందజేశారు. అంతేకాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరో వార్డు మహిళల కోరిక మేరకు దుర్గామాత వినాయక చవితి వంటి పండగలకు భాకం సాయికిరణ్, సుభాష్ నగర్ జండా వద్ద శాశ్వత షెడ్డు నిర్మాణం కోసం లక్ష యాభై వేలు వెచ్చించి, నిర్మాణం చేసి ఆదర్శంగా నిలుస్తున్నాడు. అంతేకాకుండా వార్డులో నిరుపేదలను ఆదుకుంటూ, నిరుపేద విద్యార్థుల చదువుల్లో తోడుగా ఉంటూ ఆర్థిక సహాయం అందజేసి,ఆరవ వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్ ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇలాంటి కౌన్సిలర్ కు సాటి మరెవ్వరు ఉండరంటూ ఆరవ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంగరంగ వైభవంగా పిఏ రమేష్ జన్మదిన వేడుకలు

**- కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో**

సుల్తానాబాద్,అక్టోబర్ 12(జనంసాక్షి) :

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పీఏ రమేష్ జన్మదిన వేడుకలు ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆరవ వార్డు కౌన్సిలర్ సామాజిక సేవకులు భాకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాజరైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత దుగ్యాల సంతోష్ రావు,ఆరవ వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్, దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు పీఏ రమేష్ ఇలాంటి,మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. సౌమ్యునిగా,నియోజక వర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తున్న పీఏ రమేష్ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.



# సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని సమష్టిగా ఎదుర్కోవాలి..

## తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి:రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



సుల్తానాబాద్,అక్టోబర్ 12(జనంసాక్షి) : సూపర్ ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందని,అనేక ప్రాంతాల్లో తాగునీరు, సాగునీరు,విద్యుత్ సమస్యలు తలెత్తే పరిస్థితులు ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులతో మాట్లాడి యాసంగి 2026--27 పంటల సాగు ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. లిసుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలోని రైతు వేదిక నుంచి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లాలోని రైతు వేదికల నుంచి రైతులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోవడం, సాగునీటి లభ్యత పరిమితంగా ఉండటంతో రైతులు యాసంగి 2026-27 పంటల సాగుపై ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. నీటి లభ్యత లేని ప్రాంతాల్లో సాగుకు దూరంగా ఉండాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.సూపర్ ఎల్‌నినో ప్రభావం తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాదని, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతోందని తెలిపారు. అనేక ప్రాంతాల్లో తాగునీరు, సాగునీరు, విద్యుత్ లభ్యతకు సంబంధించిన సమస్యలు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వినియోగించు కోవడం, ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వాస్తవాలను అర్థం చేసుకుని, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితిని బట్టి పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. సాగునీరు అందుబాటులో ఉంటుందనే అంచనాతో అధిక నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేసి నష్టపోకుండా జాగ్రత్త వహించాలని కోరారు.

- తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి : ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ, రానున్న జూన్ వరకు తాగునీటి అవసరాలను తీర్చేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తాగునీటి పథకాల్లో సమస్యలు తలెత్తితే వెంటనే మరమ్మతులు చేపట్టి, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.సాగునీటి లభ్యత తక్కువగా ఉండటంతో పాటు భూగర్భ జలాలు కూడా గణనీయంగా తగ్గిన నేపథ్యంలో రైతులు సాగు విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు అందించే సూచనలను పాటిస్తూ నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాతావరణ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

- మనుషులతో పాటు పశుసంపదను కాపాడుకోవాలి : కష్టకాలంలో మనుషుల అవసరాలతో పాటు పశుసంపదను కూడా రక్షించుకోవడం అత్యంత ముఖ్యమని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పశువులకు తగినంత తాగునీరు, మేత అందుబాటులో ఉండేలా పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పశు వులకు నీటి తొట్లు ఏర్పాటు చేయడంతో పాటు మేత కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కోవడం ఒక్క శాఖతో సాధ్యం కాదని, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు సమష్టిగా పనిచేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. కష్టకాలంలో అధికారులకు సహకరించాలని, వారు అందించే సూచనలు, సలహాలను పాటించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి,సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం గత ఫిబ్రవరి నుంచే రైతులకు అవగాహన కల్పిస్తోందని తెలిపారు. ముందస్తు అవగాహన, ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రభుత్వం చేసిన ప్రయత్నాల ఫలితంగా సుమారు 10 లక్షల ఎకరాల్లో వరి సాగు తగ్గిందని, మహబూబ్‌నగర్ ప్రాంతంలో కూరగాయల సాగు పెరిగిందని వివరించారు.యాసంగిలో అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుపై రైతులు జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు.